6 శెనార్తి మీడియా
మన యాసే.. మన బలం
GENERAL NEWS
శుక్రవారం
9-05-2025
SHENARTHI MEDIA

## గోదావరిఖనిలో ఆపరేషన్ చబుత్రా..

- జులాయిల ఆగడాలకు బ్రేక్..
- వాహన విన్యాసాలకు పోలీసుల చెక్



**శెనార్తి మీడియా, మంచిర్యాల/ గోదావరిఖని**

పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో రాత్రివేళల్లో రోడ్లపై జులాయిల స్వేచ్ఛా సంచారానికి చెక్ పడింది. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో "ఆపరేషన్ చబుత్రా" పేరుతో గట్టి పటిష్టమైన త నిఖీలు నిర్వహించి పోలీస్ అధికారులు అనుమానాస్పదంగా తిరుగుతున్న వారిని అరెస్ట్ చేశారు. అర్ధరాత్రి వేళలు కావాల్సిన ప్రశాంతత స్థానంలో మద్యం మత్తులో వీధులపై వాహన విన్యాసాలు చేస్తూ తిరుగుతున్న యువకులు, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న పరిస్థితులను కట్టడి చేయాలని కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, డీసీపీ కర్ణాకర్ ఆదేశాలిచ్చారు. అందుకు అనుగుణంగా ఏసీపీ ఎం. రమేష్ పర్యవేక్షణలో, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి నేతృత్వంలో విస్తృత తనిఖీలు నిర్వహించగా, 60 మంది యువకులు అదుపులోకి వచ్చారు. వారివద్ద ఉన్న 29 బైకులు, ఒక కారు స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి, ఈ-చలాన్ కేసులు నమోదు చేశారు. అనంతరం వారికి కౌన్సిలింగ్ నిర్వహించి, మరోసారి ఇలాంటివి జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి మాట్లాడుతూ, "రాత్రి 10 గంటల తర్వాత అనవసరంగా రోడ్లపై తిరుగుతూ అసాంఘిక ప్రవర్తనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను నియంత్రించి, రాత్రివేళ వీధుల్లోకి వెళ్లకుండా చూసుకోవాలన్నారు. ఈ ఆపరేషన్ లో వన్ టౌన్ ఎస్ఐలు రమేష్, శ్రీనివాస్, భూమేష్, కోటేశ్వర్లు, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు. రాత్రి వాతావరణాన్ని నియంత్రణలోకి తెచ్చేందుకు పోలీసులు చూపిన సంకల్పం స్థానిక ప్రజల ప్రశంసలు అందుకుంటోంది.

## సర్వసభ్య సమావేశం విజయవంతం



**శెనార్తి మీడియా, శంకరపట్నం**

తెలుగు దేశం పార్టీకి పూర్వ వైబోవం తీసుకొస్తామని టీడీపీ మానకొండూర్ నియోజకవర్గ పరిశీలకులు రొడ్డ శ్రీనివాస్ అన్నారు. నియోజకవర్గంలోని శంకరపట్నం మండలం లో అడ్ హాక్ కమిటీ పార్లమెంట్ సభ్యులు మోరే ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన తెలుగుదేశం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి వచ్చి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.శంకరపట్నం మండల కమిటీ తో పాటు మండలం లోని 18 గ్రామ కమిటీ లను ఏకగ్రీవంగా అందరి ఆమోదంతో ఎన్నుకొని జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు అనుమతికోసం పంపించడం జరిగింది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపి సీనియర్ నాయకులు బైరి తిరుపతి, షాబీర్, కదిరే కొమురయ్య, మహబూబ్ అలీ, వీరమళ్ళు, దసరాపు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణం చూద్దాం రారండి




**శెనార్తి మీడియా, శంకరపట్నం**

శంకరపట్నం మండల పరిధిలోని ముత్తారం గుట్టపై స్వయంభు వెలసిన సీతారాముల కళ్యాణం గురువారం రాత్రి కన్నుల పండుగ సాగింది. ముత్తారం గుట్టపై సీతారామచంద్రస్వామి కళ్యాణ మండపంలో వేద పండితులు చిమిరాల బాలాజీ చారి, రాఘవాచార్యులు, శేషాచార్యులు వేదమంత్ర ఉత్సవాలతో నడుమ సీతారామచంద్రస్వామి కళ్యాణం పున్నమి వెలుగుల్లో నిర్వహించారు ఈ కళ్యాణ వేడుకలకు ముత్తారం ఎరడపల్లి కన్నాపూర్ మండల పరిధిలోని గ్రామాల భక్తులు ప్రజలు తరలివచ్చి సీతారాముల కళ్యాణాన్ని తిలకించారు.

# ఎమ్మెల్యే కవ్వంపల్లి చొరవతో బెజ్జంకికి గురుకుల ఎస్సీ వెల్ఫేర్ పాఠశాల

**శెనార్తి మీడియా, బెజ్జంకి:**

మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చొరవతో హుస్నాబాద్‌లో ఉన్న ఎస్సీ గురుకుల సోషల్ వెల్ఫేర్ పాఠశాల బెజ్జంకికి తరలించే ప్రక్రియకు అడుగులు పడ్డాయి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. విజయ, వైస్ ప్రిన్సిపాల్ బి. జ్యోతి, ఉపాధ్యాయురాలు స్వప్న, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి కలిసి గురవారం మండల కేంద్రంలోని బాలురు, బాలికల పాఠశాల భవనాలను పరిశీలించారు. పాఠశాల తరలింపు అనంతరం విద్యార్థులకు మెరుగైన వసతులు, విద్యావాతావరణం అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు. నాణ్యమైన



విద్య గ్రామస్థాయిలోనే అందుబాటులోకి రావడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాసరెడ్డి, దేవస్థాన చైర్మన్ జెల్ల ప్రభాకర్, లింగాల శ్రీనివాస్, ఇస్కిల్లా ఐలయ్య, డైరెక్టర్ మల్లేశం, పులి సంతోష్, గ్రామ శాఖ అధ్యక్షులు బండిపల్లి రాజు, ఐలయ్య, రవి, రొడ్డ మల్లేశం, రావుల నరసయ్య, రమేష్ పాల్గొన్నారు.

## నియోజకవర్గ విద్యార్థులకు మెరుగైన విద్య



ఎమ్మెల్యే కవ్వంపల్లి నియోజకవర్గ విద్యార్థులకు మెరుగైన విద్య నందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. హుస్నాబాద్ నుంచి ఎస్సీ గురుకుల సోషల్ వెల్ఫేర్ పాఠశాల బెజ్జంకికి తరలించడం ద్వారా ఈ ప్రాంత విద్యార్థులకు మరింత సౌలభ్యంగా ఉంటుంది. విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. స్సీ గురుకుల సోషల్ వెల్ఫేర్ పాఠశాలను బెజ్జంకికి తరలిచేందుకు చొరవ తీసుకున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు నియోజక వర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు.

**ఒగ్గు దామోదర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు**

## బాధితులకు తక్షణ న్యాయం కల్పించేందుకు కృషి

**విజిబుల్ పోలీసింగ్‌పై దృష్టి సారించాలి: జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్**

**శెనార్తి మీడియా, జగిత్యాల:**

బాధితులకు తక్షణ న్యాయం కల్పించేందుకు కృషి చేయాలని జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ పోలీస్ అధికారులకు సూచించారు. మెట్‌పల్లి, కోరుట్ల పోలీస్ స్టేషన్లను గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో సిబ్బంది విధుల గురించి అడిగి తెలుసుకున్నారు ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించి బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాల్లో ఐవ్ ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఫైళ్లను క్రమబద్ధంగా నిర్వహిస్తూ నిర్దేశిత ప్రదేశాల్లో ఉంచాలన్నారు. రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ వంటి విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విజిబుల్ పోలీసింగ్‌కి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.స్టేషన్ పరిధిలోని గ్రామాలను నిత్యం సందర్శించాలన్నారు. పాత నేరస్తులపై నిఘా పెట్టాలని




చెప్పారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకోవాలని, యువతలో సైబర్ నేరాలపై అవగాహన పెంచే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను "ఆక్సిడెంట్ జోన్"లుగా గుర్తించి, బ్లాక్ స్పాట్లుగా గుర్తింపు ఇవ్వాలని, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



## భరోసా సెంటర్ ద్వారా బాధిత మహిళలకు రక్షణ

**శెనార్తి మీడియా, జగిత్యాల :**

**జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్**

భరోసా సెంటర్ ద్వారా బాధిత మహిళలకు రక్షణ, సత్వర న్యాయం అందుతున్నదని జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన భరోసా సెంటర్‌కు ఏడాది పూర్తయిన సందర్భంగా వార్షికోత్సవం నిర్వహించారు. మహిళలు, బాలికలపై హింస, లైంగిక వేధింపుల వంటి ఘటనలపై సమర్థవంతంగా స్పందిస్తూ వారికి న్యాయం జరగేలా కృషి చేస్తున్న భరోసా కేంద్రం సేవలను జిల్లా ఎస్పీ అభినందించారు. భరోసా సెంటర్ ద్వారా బాధిత మహిళలకు వైద్యం, కౌన్సిలింగ్, సురక్షిత వసతి వంటి అనేక సేవలు ఒకే చోట అందుతున్నాయని చెప్పారు.బాధితులు పోలీస్ స్టేషన్‌లకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, వారి మనోస్థితిని దృష్టిలో ఉంచుకుని, వారికి మానసిక స్థైర్యాన్ని కల్పించేలా ఈ కేంద్రం ప్రత్యేకంగా పనిచేస్తున్నదన్నారు. కేసు నమోదైన వెంటనే బాధితులకు అండగా నిలిచి, భరోసా కల్పించడంలో సిబ్బంది సేవలు ప్రశంసనీయమని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కేంద్రాల ద్వారా మహిళలకు న్యాయం కల్పించడంతో పాటు, సమాజంలో వారికి సురక్షిత వాతావరణం కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నామని అధికారులు తెలిపారు.

## మంత్రి పొన్నంను కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే..

- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యశస్విని రెడ్డి



**శెనార్తి మీడియా, హైదరాబాద్ :**

బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినం సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హైదరాబాద్‌లో ఆయన ఛాంబర్‌లో కలిశారు. మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి బర్త్ డే విషెస్ తెలిపారు. ప్రజా జీవితంలో మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమానికి మంత్రి అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఆయన నాయకత్వం భవిష్యత్ తరాలకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో పుస్తెమెట్టెల పంపిణీ



**శెనార్తి మీడియా, గన్నేరువరం :**

కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో చొక్కలపల్లి గునుకుల కొండాపూర్ లో పుస్తె మెట్టెలు పంపిణీ చేశారు. చుక్కల సంపత్, మంజుల దంపతుల కుమార్తె కీర్తి వివాహం గురువారం జరుగగా డెయిరీ చైర్మన్ జాగిరి శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో పుస్తెమెట్టెలు అందజేశారు. పాల ఉత్పత్తిదారులకు డెయిరీ కల్పిస్తున్న ప్రయోజనాలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో డెయిరీ సూపర్ వైజర్ ధనుర్బాన్, డెయిరీ సెక్రెటరీ నాలపట్ల శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

## తహసీల్దార్ ను కలిసిన నాయకులు

శెనార్తి మీడియా, గన్నేరువరం : గన్నేరువరం నూతన తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన జే. నరేందర్ ను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప వెంకన్న గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.



## 11కేవీ వైర్లను తాకిన వడ్ల లారీ

**త్రుటిలో తప్పిన పెను ప్రమాదం**

**శెనార్తి మీడియా, గన్నేరువరం:**

మండలంలోని గునుకుల కొండాపూర్ పెట్రోల్ బంక్ సమీపంలో గురువారం రాత్రి పెను ప్రమాదం తప్పింది. రోడ్డుపైన అతి తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ వైర్లకు వడ్ల లోడుతో వెళుతున్న లారీ తగిలింది. దీంతో వైరు తెగి అటుగా వెళుతున్న కారు పై పడడంతో కరెంటు ట్రిప్ కావడంతో పెను ప్రమాదం తప్పింది. వాహనదారులు ఒక్కసా రిగా విద్యుత్ వైర్లను తాకి వెనుకకు వచ్చారు. విద్యుత్ వైరు రోడ్డుపై అడ్డంగా పడి ఉండడంతో వాహనాలు ఇరువైపులా నిలి చి రాకపోకలు స్తంభించిపోయాయి.



## ప్రభుత్వ దవాఖానలో గర్భిణి ప్రసవం



**శెనార్తి మీడియా, చిగురుమామిడి:**

మండలంలోని ఇందుర్తి గ్రామానికి చెందిన అందె శిరీష చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. ఉదయం 6 గంటలకు పురిటి నొప్పులతో 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి వచ్చిన శిరీషకు డాక్టర్ ప్రిసిల్ల, వైద్య సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి సాధారణ కాన్పు చేశారు. ఈ కాన్పులో పండంటి మగ బిడ్డకు జన్మనివ్వగా, బాబు మూడున్నర కిలోలు ఉన్నాడని, తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారని డాక్టర్ తెలిపారు. విజయవంతంగా డెలివరీ చేసిన వైద్యులను మండల ప్రజలు అభినందిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజలకు నమ్మకంగా ఉండాలని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకూడదని మండల ప్రజలు అభినందిస్తున్నారు.

కార్యక్రమంలో డాక్టర్ సంతోష్, సూపర్ వైజర్ చంద్రకళ, స్టాఫ్ నర్స్ దీపిక, ఏఎన్ఎం కవిత, ఆశ వర్కర్ లక్ష్మి, స్టాఫ్ నర్స్ సునీత పాల్గొన్నారు.